
# భవిష్యద్దర్శనం

మందడి తిలక్




**దుందుభి**నుంచి రుధిరోద్గారికి వెళ్తున్న ఈ శుభ సమయంలో వచ్చే ఏడాదిలో దేశ భవిష్యత్తును అరచేతిలో చూపించబోతున్నాను. ఈ ఫ్యూచర్ ఫోర్‌కాస్ట్ వెనుక గొప్ప సైంటి-

ఫాలిసివుంది. కంప్యూటరు లెక్కలున్నాయి. ఎం.ఎ. చమ్మ కబుర్లైనా సైన్సుతో ముడిపెడితే నమ్మవలసిన రోజులు గనుక ఈ జోస్యాన్ని మీరు నమ్మాల్సిందే మరి! 'రంగో'ల వాకిగా

రుధిరోద్గారికి ఇదీ భవిష్యద్దర్శనం.

## సాహిత్యం

హైదరాబాద్ కేంద్ర స్థానంగా 'సరసం' ఏర్పడింది. అంటే సస్పెన్సు రచయితల సంఘం అన్న మాట. 'విరసం', 'అరసం' వగైరాల స్టైల్లో ఏర్పడ్డ సంఘానికి వీరేంద్రనాథ్ ఏకగ్రీవంగా అధ్యక్షుడి కింద ఎన్ని

కయ్యారు. ముందుముందు తమ రాయబోయే నవలల్లో జాబ్బు వూడ పీక్కునేంత సస్పెన్సు ఉంటుందని ఆ సందర్భంగా మాట్లాడుతూ ఆయన హామీ ఇచ్చారు. పరసానికి సెక్రటరీగా మల్లాది వెంకట కృష్ణమూర్తి ఎన్నికయ్యారు. ఆ పోస్టుకి జరిగిన పోటీలో ఎన్నార్చంది, హరికిషన్, చందు వగైరాలు డిపాజిట్లు కూడా గల్లంతు చేసుకుని అయిపు లేకుండా పోయేరు! ఐ పెట్ దెవ్!

సస్పెన్సు అనగా నేమి? అన్న ప్రశ్నకి సమాధానం చెపూ మల్లాది గారో కథ చెప్పేరు. ఉదయం నాలుగ్గంటలు కావస్తోంది. ఆ మధ్యనే పెళ్ళయిన ఈ యువ జంట తమ గదిలో మంచం మీద పవ్వళించి ఉన్నారు. శీతాకాలం గనక సూర్యుడు ఇంకా డ్యూటీలోకి రాలేదు. ఉన్నట్టుండి ఆ జంటలో స్త్రీ రత్నానికి ఎందుకో హఠాత్తుగా మెలకువ వచ్చింది. ఆవిడ మొగుడు చెయ్యిని తన నడుము మీద నుంచి తొలగిస్తూ, బద్ధకంగా ప్రక్కకు తిరిగిల్లి, పైన మీటకు చూసి ఉలిక్కిపడింది ... అక్కడ ఏదో తెల్లగా... కెవ్వుమంది ఆమె ( ఇక్కడితో ఆ వారం ఆపు చెయ్యాల్సి. ప్రక్కనే కూర్చుని కథ వింటూన్న వీరేంద్ర గారు తమ ఆనందంతో పలపో ఇచ్చేరు) . ఆమెకు బల్లులంటే తగని భయం. అది బల్లేనని ఆమె భయం. ఆ కేకకి మొగుడుకూడా లేచి పెళ్ళాం చూపించిన వైపు చూసి ఖంగుతిన్నాడు. అతనికీ బల్లులంటే మహాభయం. చచ్చినంత భయం! కిందకి దిగి లైటు వెయ్యాలన్నా ధైర్యం చాల్లేదు. ఇద్దరూ అలాగే జాగారం చేస్తూ కూర్చున్నారు – తెల్లవారి కొంచెం వెలుతురు గదిలోకి వచ్చేవరకూ. తీరా తెల్లవారేక చూస్తే ఏముంది? అది బల్లికాదు. వాళ్ళు ఉపయోగించి పారేసిన నిరోధ్! బల్లిని చూసి అంత భయపడే వాళ్ళుంటారా? కదలే బల్లికీ, వాడి పారేసిన నిరోధ్ కి తేడా ఉండదా? వగైరా ప్రశ్నలు జనానికి తగలపనీ, సస్పెన్సులో కొట్టుకు పోవాలనీ మల్లాది గారు సెలవిచ్చేరు! శుభం!

వెజిటేరియన్ కవులకి గొంతులో వెలక్కాయ లాగా, నాన్—వెజిటేరియన్ కవులకి గొంతులో చేప ముల్లులాగా ఉన్న మహా కవి శ్రీశ్రీ వార్ధక్యపు హడావుడిలో తెనాపడా తిట్టడం మరింత ఎక్కువ చేసేరు. సొంతంగా పబ్లిషింగ్ కంపెనీ పెట్టుకుని, తను తిట్టిన తిట్లన్నీ కావ్యాలుగా అచ్చేసుకుని అమ్మేసుకుంటున్నారు. వారి "ఇల్" విషర్స్ వాంఛించినట్లు కాక వారి ఆరోగ్యం తప్పక మెరుగుపడుతుంది. పదిరేయండి.

నిన్న మొన్నటిదాకా అధికార పార్టీ తాలూకు పత్రికలుగా, పాలికా ముద్రణ సమస్యలతో ఏడుస్తున్న కొన్ని పత్రికలకి దశ తిరిగి ఎడా పెడా సర్క్యులేషన్ అందుకుంది. ఎందుకంటే, ఇప్పుడవి ప్రతిపక్షంలో ఉండి గవర్నమెంటును బూతులు తిడుతున్నాయి మరి!

ఈ మధ్య వీచిన "ఆదోమాస్త్రరు" గాలితో అవుటాఫ్ ఫారమ్ అయిపోయిన రచయిత్రులందరూ యద్దన పూడి ఎగిటింగులో "పూలప్పం" అని ఒక పత్రిక పెట్టుకున్నారు. అందులో అన్ని రకాల రచనలూ కలగాపులగంగా పోసి పండేస్తా మనీ, అందుచేత పద్దన్నా అమ్ముడుపోతుం దనీ హామీ ఇస్తున్నారు వాళ్ళు. చేసి చూడాలి మరి! ఇంకో సంగతి. ఈ పూలప్పన్ని వండటానికి తగిన పిండి సందుకు రంగనాయకమ్మ కోపగించి సొంతంగా "మిరపకాయ పికిల్" అని పత్రిక పెట్టుకుని అందరినీ ఏకేస్తున్నారు.

కొస మెరుపు : పరాన్న భుక్కు ఎవడంటే పేరడీలు రాసుకునేవాడని, పేరడీయిస్టుల పని హాస్యంగానే ఉంది. పేరడీయిస్టులు, 'ఉత్తర' కుమారులు, జోకిస్టులు వగైరాలు కలిసి "గొప్ప అత్యల్ప హెండుల కో ఆపరేటివ్ సొసైటీ పెట్టుకున్నారు. పత్రికలకి కావాల్సిన చిల్లర మల్లర సరుకులన్నీ వయా ఈ సొసైటీ సరఫరా అవుతూంటుంది.

## రాజకీయ అండ్ సినిమా రంగం

వెనకటికి రాజకీయ రంగం అనీ, సినిమా రంగం అని రెండు ఫీల్డులూ వేరు వేరుగా ఉండేవి. కాలం మారి పోయింది. ఇప్పుడన్నీ సినిమా రాజకీయాలు, రాజకీయ సినిమాలు. కాంగ్రెస్ పెద్దలు సినిమా గ్లామరు మూలానే ఎన్టీఆర్ రెండొందల సీట్లు గెలిచాడనే అపురూప సత్యాన్ని కనిపెట్టి చెంగున గంతులేసేరు. "అమ్మా ... అమ్మా" అని ఢిల్లీ పరుగెత్తి సంగతి చెప్పి, తామూ హీరోలుగా వేసేందుకు, నో సినిమా తీసి పెట్టుబడి పెట్టమని అడిగితే, అమ్మ "ఛీ నోర్మూయ్యండి" అని కేక వెయ్యడంతో బిక్కచచ్చిపోయి హైదరాబాదు వచ్చి పడ్డారు. డైరక్షన్ చాన్సులు తగ్గిపోయి దేవదాసూ, మధుసూదన రావూ కలిసి పెట్టుకున్న సినిమా యాక్టింగు శిక్షణ సంస్థలో అంతా విద్యార్థులుగా చేరేరు. ఒకటి రెండేళ్ళు అలా శిక్షణ పొంది ఆ తర్వాత ఫిలిం ఫీల్డుని దున్నేయాలనీ, ఆ తర్వాత ఆ గ్లామరుతో వోట్లని పిండేయాలనీ తీర్మానించుకున్నారు. అంజయ్య గారు కూడా 'యాక్టింగు' శిక్షణ పొందాలని ఉబలాట పడ్డారు గానీ, కొంచెం ఎబ్బెట్టుగా ఉంటుందని ప్రిన్సిపాలుగారు చెప్పారట. అందుచేత ప్రస్తుతానికిప్పుడు కార్యక్రమానికి ఆయన నిర్మాతగా ఉంటున్నారు.


నలుగురు ఎమ్మెల్యేలు ఉన్న 'సంజే విచార్మంచ్' 'అ ఆ' అన్న పేరుతో ఒక కరపత్రం జారీ చేసింది. అనగా 'అన మ్మతి దారులకు ఆహ్వానం' అని అర్ధమట. రకరకాల పార్టీలలో పదవులు వూడిపోయినందున గుక్క తిరగని పెద్ద లంతా మంచ్ లో చేరిపోవచ్చునట. ఇది మహోద్యమమనీ, ఫిరాయించే దీనికి జీవనాడి అనీ మేనకా గాంధిగారు సింహ నాదం చేసేరు. బెస్టాఫ్ లక్ టు హర్.

ఆ మధ్య 'గాంధీ'గా వేసిన బెన్ కింగ్ స్లే గొప్ప పబ్లిసిటీ పొందడంతో ఆయన గ్లామరు అడ్డం పెట్టుకుని ఎలక్షన్లు ఈదేద్దామని కొన్ని ప్రతి పక్షాలు సరదా పడి అదే సంగతి ఆయనకి చెప్పేయట. అయితే ఆయన 'గాంధి' సినిమా అయి పోయాక ఎ. వి. శశి తీస్తున్న 'లంగా జాకెట్' అనే సినిమాలోనూ, రమేష్ సిప్పీ తీస్తున్న 'డిష్యూం హో టిష్యూం' అనే సినిమాలోను హీరోగా వేస్తున్నానని, మరి ఆ వేషాల తర్వాత వోట్లు అడగ డానికి వెళితే ఉన్నవి కూడా వూడిపోవచ్చు ననీ సందేహం వెలిబుచ్చేరట. ఇది కూడా ఉపుటు పడాల్సిన విషయమేనని ప్రతి పక్షాలు వెనక్కి తగ్గాయి.

మాదాల రంగారావు తీసిన 'ఇప్పు మనే విప్లవ నెత్తురు' అన్న సినిమాలో పొలికేకలు విని సెన్సారు మెంబరు ఒకావిడ తారుకుని పడిపోయేరట. అనుభ వజ్ఞురాలైన ఆవిడకే అంత ఉపద్రవం సంభవిస్తే, మామూలు జనం ఆ పెడ బొబ్బలు విని జడుసుకుని జ్వరం పెట్టు కునే ప్రమాదం ఉన్నదనే ఉద్దేశంతో సెన్సారు సర్టిఫికేటు ఆపుచేసేరు. అందుకు కినుక వహించిన ఘనత వహించిన మాదాల రంగారావుగారు ఆ మధ్య ఎలక్షన్ ప్రచారంలో తగిలిన మొట్టికాయలకి గట్టి కట్టు కట్టుకుని సెన్సారాఫీసు ముందు నిరాహార దీక్ష చేస్తున్నారు. షామియానా వేయించుకో డానిక్కూడా డబ్బుల్లేవనీ, అందుచేత ఎండలో, వానలో తడుస్తూనే ఎండు తూనే దీక్ష చేస్తానని ఆయన మహో ద్రేకంతో చెప్పేరు. డబ్బుల్లేకపోతే ఎటూ నిరాహార దీక్ష చెయ్యాల్సిందే కదా! ఆ చేసేదేదో సెన్సారాఫీసుముందే మాదాల చేస్తున్నాడని పాండిబజార్లో విశ్వసనీయ వర్గాలు చెవులు కొరుక్కుంటున్నాయి.

"లత" సినిమాలు తీసి తీసి విసుగెత్తిపోయిన బంధ్యాల ఈ ఏడాది కో కొత్త ప్రయోగం చేస్తున్నారు. ఇందులో డబ్బై ఏళ్ళ ముసలాయనకీ, అరవై ఏళ్ళ ముసలావిడకీ మధ్య రొమాన్స్ ఎరేంజి చేస్తున్నారు. ఆ సినిమాకి ఆయన పెట్టే పేరేదైనా జనం పెట్టే పేరు మాత్రం "వృద్ధ సుత్తి."

కొసమెరుపు: మద్రాసుకి కృష్ణా జలాలు మళ్ళించి, ఆ కాలువలో లాంచీలు నడిపి తెలుగు సినిమా పరిశ్రమనంతా వయా విజయవాడ, హైదరాబాదు తరలించాలని ముఖ్యమంత్రి ఒక సినిమాటిక్ ఐడియా వేసినట్లు తెలుస్తోంది. ఆయనకు శుభమగు గాక!




## ఆర్థిక రంగం

మారుతీ కంపెనీ వారి "కారు" రేటు, ఒరిజినల్ సుజుకీ కారు రేటులో నాలుగోవంతు తక్కువ ఉంటుందని ప్రణబ్ ముఖర్జీగారు గర్వంగా ప్రకటించారు. అంటే సందట్లో సడేమి

యాగా ఏంలో విషయం చెప్పడాన్ని ఆయన కన్వీనియంటుగా దాట వేశారు. ఆ విషయం—మారుతీ కారు "సైజు" కూడా మజాకీ కారు "సైజు" లో నాలుగోవంతే ఉంటుందనేది.

ఆంధ్రప్రదేశ్‌లో భారీ బిజినెస్‌గా ఉన్న ఇంజనీరింగ్ కాలేజీలకి గడ్డు రోజు లొచ్చాయి. పుణ్యానికి పోతే పులి ఎదురైనట్లు, ఈ కాలేజీలని రద్దు చేస్తానని ఎన్టీ ఆర్ అనగానే, తెలుగు "వాడు" అంతా విరుచుకుపడ్డారు. "థూత్తెరి! మన సొమ్మంతా కర్ణాటకా కాలేజీలకి పోస్తావా? హన్నా!!" అని. ఈ ఆర్గ్యుమెంటులో ఎక్కడో ఏదో లొసుగుందని ఎన్టీఆర్‌కి తెలుస్తోంది గానీ, అదే మిటి? అన్నది మాత్రం అంతుబట్టటం లే దాయనకి. కాలేజీలు రద్దు చేస్తే తమ కేమీ నష్టం లేదనీ, శుభ్రంగా ఉంచుకున్న షెడ్లను కోళ్ళ ఫారం కింద మార్చేస్తామనీ, ఇప్పటికే కొని ఉంచిన చౌక రకం "అపరేటస్"ని తుక్కు కింద అమ్మి పారేస్తామనీ ఇంజనీరింగ్ కాలేజీల యజమానులు ఉద్ఘాటించారు, ఇంజనీరింగ్ కాలేజీ భవనాలని కోళ్ళ షెడ్లలా నిర్మించిన తమ ముందు చూపుకి తామే గర్వపడుతూ.

పోస్టులు వూడిపోయిన ఎమ్మెల్సీలందరూ అప్పటికే కూడబెట్టిన సొమ్ము వ్యాపారంలోకి దించడంతో బిజినెస్‌లో స్పీడు పెరిగింది. వీళ్ళందరూ కలిసి "నిరుద్యోగ ఎమ్మెల్సీల బిజినెస్ ఫోరం" అని ఒకటి పెట్టుకున్నారు. అయితే "పంచుట" యందు ఒకడిని మించిన వాడు ఒకడు కావటంచేత, ఆ ఫోరం త్వరలోనే పీకదాకా మునిగిపోయింది. మంగళగిరిలో బీర్ల ఫాక్టరీ పెడితే, ఆ గ్రామానికి టి. బి. రోగులకి ఆరోగ్యం చెడిపోతుందన్న వివాదంతో, "క్విట్ మంగళ్ గిరి" అన్న ఉద్యమాన్ని ఈ పోస్టు లూడిన ఎమ్మెల్సీలు మళ్ళీ లైమ్‌లైట్‌లోకి రావడం కోసం తల పెట్టినట్టు తెలుస్తోంది.

"ఎన్ని రోజులైనా, నెలలైనా, సంవత్సరాలైనా దశాబ్దాలు, శతాబ్దాలు దాటినా" బొంబాయి జవుళి మిల్లుల కార్మికులు తమ ఉద్యమం సాగిస్తూనే ఉంటారని దత్తా సామంత్ హెచ్చరించారు. సమ్మె ఇలాగే సాగితే బొంబాయి ముఖ్యమంత్రి గుడ్డలు విప్పుకుని తిరగాల్సొస్తుందని ఆయన హెచ్చరించారు. "ఆ ఖర్మ తన కెప్పుడూ పట్టదనీ, కావాలిస్తే అమెరికా ఆ మాట కొస్తే చంద్రునిమీద బట్టలు నేయించుకుని వేసుకోగలిగిన వాడననీ" బల్ల గుద్ది చెప్పి, బొంబాయి ముఖ్యమంత్రి గర్వంగా చూసేరు. చిరిగిపోతున్న బట్టల వంకా, పెరిగిపోతున్న బట్టల రేట్ల వంకా చూసి సామాన్యుడు మాత్రం గుడ్లు తేలేస్తున్నాడు.

కొసమెరుపు : రోజులు బాలేనందున ఉన్నంతలో దండుకోవాలనే ఉద్దేశంతో అధికారులు మామూళ్ళు ఎక్కువ చేశారనీ, రామారావు ప్రభావం రివర్సు డైరక్షన్‌లో పని చేస్తున్నదనీ వ్యాపారవేత్తలు వాపోతున్నారు.

## క్రీడారంగం

మన క్రికెటర్లు ప్రపంచంలో ఏ మూల ఎవడితో ఆడినా ఓడిపోవటం ఖాయమని రుజువైపోయినందున ఎన్కేపీ సాల్వేగారు ఒక చక్కని ఆలోచన చేసేరు. అంటార్కిటికా వెళ్ళి పరిశోధనలు చేస్తున్న మన బృందం, వారి కులాసార్థం అక్కడ ఉండే పెంగ్విన్ పక్షులతో మన వాళ్ళని క్రికెట్ ఆడమన్నారు. చెప్పుకుంటే సిగ్గుచేటు. ఆ మంచుమీద పెంగ్విన్లు చెంగు చెంగున గెంతుతూ, పెంగ్విన్లు డబుల్ సెంచరీలు, ట్రిబుల్ సెంచరీలు బాదెయ్యగా మన వాళ్ళు గరిష్టస్థాయిలో పది పరుగులు చేసేరు. ఎడా పెడా తగులుతున్న దెబ్బల్ని అవతలుంచి ఇండియన్ స్కిప్పరు 'గవాస్కర్' మాత్రం తాపీగా "సీనియర్ ఆటగాళ్ళు—పారితోషికం విషయంలో గొడవలు" అన్న విషయం అంటార్కిటికాలోని పెవిలియన్‌లో కూర్చుని పీహెచ్‌డీ చేస్తున్నారు. అయితే డాక్టరేటు నిమిత్తం గవాస్కర్ కొక చక్కని అంశం సూచిస్తున్నాము. అది "ఇన్నింగ్సు డిఫీటు పొందటం ఎలా?" ఈ పుస్తకం బెస్ట్ సెల్లర్ ఆఫ్ ది యియర్ అవుతుంది. సందేహం లేదు. మన హాకీ ఆటగాళ్ళు ఇకనుంచి ఏ టోర్నమెంటులోనైనా ఫైనల్స్ ఆడగూడదని నిశ్చయించుకున్నారు. ఆ విధంగానైనా కొంచెం పరువు నిలబెట్టుకోవాలనేది వాళ్ళ తాపత్రయం.

కొసమెరుపు : ఏషియాడ్ పెట్టి దేశానికి తిరుక్షవరం చేసిన పెద్దలు, ఇంకా దొరికిన చోటల్లా అప్పులు చేసి ఒలింపియాడ్ జరిపేద్దామని చూస్తున్నారు. అంతా అయిపోయాక శుభ్రంగా చేతులెత్తేసి దేశాన్ని భవబంధాలకు అతీతమైన కర్మయోగిగా తయారు

రోజంతా తాజాతనం.... పరిమళ భరితంగా
కాష్మీర్ స్నో అందమైన ఛాయకు నిశ్చయమైన సహాయకారి. అతి నాజూకైన పరిమళము. మిమ్మల్ని యౌవ్వనంతో మృదువైన చర్మంతో నిగనిగ లాడిస్తుంది.
50 సంవత్సరాల పైబడ్డ ప్రసిద్ధి.
కాష్మీర్ స్నో ... మీ అందాన్ని అధికపరుస్తుంది.
Kashmir Snow




kanara

చెయ్యాలని శిల్ప ప్లాను. కాదనుట మహా పాపము.

## అంతర్జాతీయ వ్యవహారాలు

వినాయకుడి బొడ్లో వేలెట్టిన చందాన తనకు మాలిన ఆత్రంతో ఆఫ్ఘనిస్తాన్‌లో వేలు దూర్చిన రష్యా పీక తెగిన కోడిలా గిలగిలా కొట్టుకుంటూంది. రొనాల్డ్ రీగన్ గారు "యు. ఎస్. అణ్వాస్త్ర ప్రయోగ సంస్థ"కి రిబ్బన్ కట్ చేస్తూ 'ప్రపంచ శాంతి పరిరక్షణ' మీద ఆరు దస్తాల ప్రసంగ వ్యాసం చదివారు. వెలకొకటి చొప్పున అణు ఉపగ్రహాలను జనం మీదికి రాలుస్తున్న యూరి ఆంద్రోపోవ్ గారు కూడా ప్రపంచ శాంతికి మొయ్యలేనంత కంకణం కట్టుకున్నట్టు 'ప్రావ్దా' ఫోటోతో సహా ప్రకటించింది. అర్జెంటీనా మరో సారి ఫాక్ లాండ్స్ ఆక్రమిస్తే, తను మళ్ళీ ఒకసారి యుద్ధంచేసి గెలిస్తే, ఈ సారి ఎన్నికల్లో సులాగ్గా గెలిచేయొచ్చునని మార్గరెట్ కలలు కంటున్నారు లండన్‌లో. జనరల్ జియా వుల్‌హక్ గారు ప్రజాస్వామ్యాన్ని హూళక్కి చెయ్యడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. లోపల సవాసేరు కుళ్ళు పెట్టుకుని బయటకు స్వచ్ఛంగా నవ్వగలిగే 'జియా' గారికి అద్భుత నటనలో ఆస్కార్ ఎవార్డు లభించింది. అంతేకాక వారికీ, అయొతుల్లా ఖుమేనీ గారికీ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ 'ఉరితీత శ్రీ' బిరుదుని బహూకరించింది. దానిని వాళ్ళిద్దరూ మెళ్ళో వేసుకుని తిరుగుతున్నట్టు యుఎన్నై భోగట్టా.

కొస మెరుపు : అలీనదేశాల సమావేశానికి వచ్చిన అధినేతలు తలా వో కత్తి బొడ్' వేసుకొచ్చారు, ఎందుకైనా మంచిదని.

## అవీ-ఇవీ-అన్నీ

శాశ్వత సమస్యలైన అకాలీల సమస్య, అస్సాం సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం వో ఏకసభ్య కమిటీ వేసింది. దానికి అమితాబ్ బచ్చన్ చైర్మన్ మరియూ ఏకైక మెంబరు. ఆయన రకరకాల 'పోస్టర్ల'తో సమస్యల పరిష్కారమవడానికి కృషిచేస్తున్నారు—దగ్గర్లో ఎక్కడా మాది అంటు ఉన్న బల్లలు లేకుండా జాగ్రత్త పడుతూ. వినోబాభావే చచ్చిపోయినందుకు, సర్కారీ బాబా పోస్టుకి ఎలక్షను జరగబోతూంది. ఇంతవరకూ ధీరేంద్ర బ్రహ్మచారి గారి నామినేషను ఒక్కటే దాఖలైనందున వారే ఎన్నికైనట్టు భావించవచ్చు. ప్రతిపక్షాలు తామర తంపరగా పెరిగిపోయినందున "దేశంలో ప్రతిపక్షపార్టీలు" అన్న పేరుతో వో డైరెక్టరీ వెలువడింది. లెక్క పెట్టలేనంత మంది నాయకులు తయారవడంతో, ఫోను కనకన్ల అందక 'ప్రతిపక్షాల ఐక్యతా ఉద్యమం'కి పురిట్లోనే సంధి కొట్టింది. ఆంధ్రలో ఎన్.టి.ఆర్. తమిళనాడులో ఎమ్.జి.ఆర్. సాధించిన అపూర్వ విజయాలు చూసేక కర్నాటక మాజీ ముఖ్యమంత్రి గుండూరావు గారు ఆర్. జి. ఒర్. అని పేరు పెట్టుకుని పూనా ఫిల్మ్ ఇన్‌స్టిట్యూటులో చేరారు. ఆంధ్రప్రదేశ్ పేరుని ఎన్టి రామారావు గారు అందంగా అచ్చ తెలుగులో 'తెలుగునాడు'గా మార్చారు.

ఎమ్మెల్సీలను పీకడం పూర్తయేక ఇక తమ మీదకు ఆయన దృష్టి పారిస్తాడేమోనని ఆస్థాన 'విద్వాంసులు' గుండెలు అరచేతిలో పెట్టుకుని రోజులు నెట్టుకొస్తున్నారు. ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఢిల్లీ—హైదరాబాదు, ఢిల్లీ—బెంగుళూరు, ఢిల్లీ—మద్రాసు సర్వీసులు ఎత్తేసింది. లేకుంటే సంస్థనే ఎత్తేయాల్సి వచ్చేదని ఆ సంస్థ తాలూకు మనిషి చెప్పారు. నాదెళ్ళ భాస్కరరావు గారు విప్పేసిన హోటల్లో అన్ని రకాల వసతులతో ఫైవ్ స్టార్ గుడిసెని తయారు చెయ్యలేక అధికారులు ఏడుస్తున్నారు. వీధుల్లో సంపుల దగ్గర కొట్లాటలు జరగకుండా సంపుకో అడ పోలీసుని నియమించే ప్రతిపాదన పరిశీలనలో ఉందని ఎన్టీ రామారావుగారు చెప్పారు.

ఫైనల్ 'కొస మెరుపు' :

నక్షత్రాలూ, గ్రహాలూ, ఎక్కడ ఏడవాలో అక్కడే ఏడుస్తాయి. రేట్లు గేరంటీగా పెరుగుతాయి. కొంత మంది బాకీ తన్నేస్తారు. ఇంకా కొంత మంది పుడతారు. అన్నీ అలా అలా జరిగిపోతాయి. చాలా మామూలుగా రుధిరోద్గారి అయిపోతుంది. మళ్ళీ ఉగాది సంచికకి ఏ పోటీ పెట్టాలా? అని ఎడిటర్ గారు ఆలోచిస్తుంటారు ఏమి రాయాలా? అని రచయితలు ఆలోచిస్తుంటారు. భూమి తనచుట్టూ తను గుండ్రంగా తిరుగుతూనే ఉంటుంది. ★





ఢంకా సుగంధ అగరబత్తి
ఇంటిల్లి పాదీ సుగంధం వ్యాపించడానికి ఢంకా సుగంధ
అగరబత్తిని నేడే ఉపయోగించండి
ఢంకా సుగంధ, శ్రేష్ఠమైన అగరబత్తి తయారుచేయువారు
శ్రీ బాలకృష్ణ పర్ఫ్యుమరీ వర్క్స్ (రిజిష్టర్డ్)
పి. బి. నెం. 1911, బెంగుళూరు - 560 019
GJA BPW 24 83

✲ నూతన యవ్వనం పొందండి ✲



జీవితములో పోగొట్టుకున్న యవ్వనము నరముల బలహీనతలను తిరిగి పొందుటకు ఇతర చికిత్సల వలన ప్రయోజనము పొందక విసుగుచెందినవారు సంపూర్ణ సుఖము పొందుచున్నారు
భారత ఆయుర్వేద వైద్యములో నిపుణత పొందిన
కవిరాజ్. డా॥ డి. హనుమంతరావు (L.I.M.S)
మహంకాళవీధి, సికింద్రాబాదు.
సలహాఫీజు 10 రూ॥లు, మందుల చార్జీలు ప్రత్యేకం.
సంప్రదించువేళలు:
ఉదయం 8 నుండి 12 వరకు, పగలు 3 నుండి 7 వరకు.
ఆదివారం: ఉదయం 8 నుండి 12 వరకు.
ప్రతి నెల 4.5 తేదీల్లో విశాఖపట్టణం
హోటల్ డాల్ఫిన్, డాబాగార్డెన్స్‌లో క్యాంపుకలదు